# బీఆర్ఎస్‌లోకి కదలిరావాలి

- సంపద పెంచి ప్రజలకు పంచుతున్న ఏకైక సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన సీపీఎం నాయకులు



పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బియ్యం రమేశ్, యువకులు

చేర్యాల, అక్టోబర్ 20 : తెలంగాణలోని అన్ని వర్గాలకు సీఎం కేసీఆర్ మంచి చేస్తున్నారని, బీఆర్ఎస్‌లోకి ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు కదలిరావాలని జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని శభాష్‌గూడెం గ్రామానికి చెందిన సీపీఎం నాయకులు గురువారం రాత్రి జనగామ నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ 'పల్లా' సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని గడగడపకూ సంక్షేమ ఫలాలు అందాయని, రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు, పథకాలను సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రతి పథకాన్ని దేశంలోని వివిధ రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవడంతో పాటు అమలు చేసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు ఓట్ల కోసం రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సంపద పెంచి ప్రజలకు పంచుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ఎక్కడిక్కడ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు మ్యారబోయిన శ్రీశైలం, బోదాసు యాదగిరి, కరుణాకర్, శ్రీరాముల రాజు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాగపురి సర్పంచ్ బండమీది సంతోషీ కరుణాకర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, శభాష్‌గూడెం సర్పంచ్ బొడ్డ స్వప్నాకిరణ్, ఉపసర్పంచ్ ఎదుల కనకయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుడ్డెటి కనకయ్య, బోదాసు రాజు, భీమనపల్లి జనార్దన్, ప్రజ్ఞాపురం ఉపేందర్, శ్రీరాములు కనకయ్య ఉన్నారు.

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 20 : మద్దూరు మండలంలోని సలాఖపూర్ గ్రామంలో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవా రం జనగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ మండల నాయకుడు బియ్యం రమేశ్‌తో పాటు 50 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోశ్‌కుమార్, వైస్‌ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ గడ్డపై గులాబీ జెండా ఎగరనున్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీని గెలిపించనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ఖాళీ కావడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో తన ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఐలయ్య, సుందరగిరి పరశురాములుగౌడ్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- నియోజకవర్గానికి నిధుల వరద
- తొమ్మిదేండ్లలో రూ.9వేల కోట్ల నిధులు
- మళ్లీ ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- ఉద్యమ పార్టీకి అండగా నిలుస్తున్న గ్రామాలు



చాపగానితండాలో కారు గుర్తుకే మా ఓటు అంటూ నినదిస్తున్న ఎమ్మెల్యే, గిరిజనులు

అక్కన్నపేట, అక్టోబర్ 20 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో రెండు పర్యాయాలు హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి, నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమం కోసం తొమ్మిదేండ్లలో రూ.9వేల కోట్ల పై చిలుకు నిధులు తీసుకువచ్చానని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ స్పష్టం చేశారు. తనను మళ్లీ ఆశీర్వదించండి.. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానంటూ శుక్రవారం మండలంలోని కట్కూరు, దుబ్బాతండా, వంకాయతండా, దాస్‌తండా, చాపగానితండా, కన్నారం (వేలేరు), ఇప్పలపల్లి(వేలేరు)లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉద్యమ పార్టీకి ఆయా గ్రామాలు అండగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.5649 కోట్లు, ప్రజా సంక్షేమానికి రూ.3427కోట్లు మొత్తంగా రూ.9076 కోట్ల నిధులను తొమ్మిదేండ్లలో తీసుకువచ్చానన్నారు. అక్కన్నపేట మండలానికి సుమారు రూ.500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మండలంలో చేసిన అభివృద్ధి పనులు కండ్ల ముందు కనబడుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే పార్టీలను నమ్మి మోసపోకూడదన్నారు. కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీలకు డిపాజిట్లు దక్కకుండా వచ్చే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లో జై తెలంగాణ.. జై కేసీఆర్.. కారు గుర్తుకే మా ఓటు అంటూ నినాదాలు చేశారు. మళ్లీ నువ్వే మా ఎమ్మెల్యే అంటూ ఆశీర్వదిస్తూ మహిళలు, వృద్ధులు బొట్టు పెట్టి మంగళహారతులతో గ్రామాల్లోకి స్వాగతం పలికారు.

కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, ఎంపీపీ మాలోత్ లక్ష్మీబీలునాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, మండల ఇన్‌చార్జిలు మ్యాక నారాయణ, కాసర్ల అశోక్‌బాబు, లింగాల సాయన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలోత్ బీలూనాయక్, రామచంద్రం, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కందుల రాంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు ఇంద్రనీల్‌బాబు



కట్కూరులో ఎన్నికల ప్రచారంలో డప్పుకొడుతున్న మహిళా కార్యకర్తలు



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్

# ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- రిసోర్స్‌పర్సన్స్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 20 : ఫస్ట్ రౌండ్ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలో గల నాలుగు శాసనసభ నియోజకవర్గాలకు ఆయా నియోజకవర్గాల్లో గల పోలింగ్ కేంద్రాలకు అదనంగా 25శాతం బ్యాలెన్సింగ్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 40 శాతం వీవీ ప్యాట్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో పారదర్శకంగా కంప్యూటర్ ద్వారా ఆటోమేటిక్ పద్ధతిలో ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో నాలుగు శాసనసభ నియోజకవర్గాలకు పోలింగ్ కేంద్రాల కంటే 25 శాతం అదనంగా ఎలక్షన్ బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లను, 40శాతం అదనంగా వీవీ ప్యాట్లను కేటాయించామన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఎన్నికల పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు నేడు కొండపాక మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాములో గల ఈవీఎం మిషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్కాన్ చేసి ప్రతి నియోజకవర్గానికి 102 ఈవీఎంలను నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, జిల్లా డిప్యూటీ ఎన్నికల ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు మోహన్‌లాల్, ఎండీ ఇమాముద్దీన్, బోగి శ్రీనివాస్, ఎండీ మునీర్, ఎల్. యాదగిరి పాల్గొన్నారు.

### ఎన్నికల పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి

ఎన్నికల పోలింగ్ సిబ్బందికి అన్ని అంశాల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఎన్నికల రిసోర్స్ పర్సన్స్‌కు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రిసోర్స్‌పర్సన్స్ అధికారులకు ఎన్నికల నిబంధనలు, ఎన్నికల ప్రక్రియపై మూడు గంటలపాటు సుదీర్ఘంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది కీలకపాత్ర పోషిస్తారని తెలిపారు. ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే ప్రతిఒక్క అధికారి విధులపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు శాసన సభ నియోజకవర్గ పరిధిలో గల ఎన్నికల పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు సోర్స్‌పర్సన్స్ పూర్తి స్థాయిలో అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఈ విషయాలను శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో దసరా తర్వాత నుంచి నిర్వహించి ఎన్నికల పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో ప్రభావంతంగా అవగాహన కల్పించాలన్నారు.

# మీ బిడ్డను.. ఎమ్మెల్యేగా దీవించండి

రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ ప్రజాప్రభుత్వమని, అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కోరారు. మండలంలోని దాచారంలో శుక్రవారం ప్రజాఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. గ్యారంటీ లేని నాయకులు ఇంటింటికీ వచ్చి గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని, వారి మాయమాటలను నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రాజెక్టులు కట్టి మెట్ట ప్రాంతాలకు నీళ్లు తెచ్చి బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కేసీఆర్‌కే దక్కుతున్నదన్నారు. మీ బిడ్డగా నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేశానని, ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వివిధ పార్టీల నుంచి భారీ సంఖ్యలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జడ్పీటీసీ కనగండ్ల కవిత, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రకళ, సర్పంచ్ పెంటమీది శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.